మొలంగూర్ గ్రామంలో గుప్త నిధుల తవ్వకాలు..

భయాందోళనలో గ్రామస్తులు

నరబలికి ముఠా సభ్యుల పన్నాగం.. ముఠా సభ్యులను గుర్తించాలి : మాజీ ఎంపిటిసి రాజు

శంకరపట్నం, వుదయం ప్రతినిధి

మొలంగూర్ గ్రామంలో గుప్తనిధుల తవ్వకాలతో గ్రామస్తులు భయాందోళనలకు గురవుతున్నారని, గుప్త నిధుల తవ్వకాలముట నరబలి కూడ ఇస్తామన్న మాట గ్రామస్తుల చెవిలో పడడంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారని గ్రామ మాజీ ఎంపీటీసీ వావిలాల రాజు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం కరీంనగర్ జిల్లా, మానకొండూర్ నియోజకవర్గం, శంకరపట్నం మండలం, మొలంగూర్ గ్రామంలో గల దూద్ బావి ఖిలా సమీపంలో గుప్త నిధుల తవ్వకాలు చేపట్టిన ప్రదేశంలో గ్రామస్తులతో కలిసి మాజీ ఎంపీటీసీ వావిలాల రాజు క్షేత్రస్థాయి గుప్తనిధుల తవ్వకాలను పరిశీలించి మాట్లాడారు. మొలగూర్ గ్రామానికి 1400 సంవత్సరం నుండి పేరు ప్రఖ్యాతులు ఉన్నాయని, కాకతీయ, నైజాం కాలంలో కూడా కాకతీయ రాజులు మొలంగూర్ గ్రామంలో గల ఖిల్లా పైన, నాటి పాలన సమయంలో స్థావరం ఏర్పరచుకొని, ఇక్కడ కొన్ని రోజులు ఉండి పాలన కొనసాగించినట్టు నేటికీ ఆనవాళ్లు గ్రామంలో ఉన్నాయని, కొంతమంది గుప్త నిధుల తవ్వకాల కోసం ముఠగా ఏర్పడి గ్రామంలో గుప్త నిధులు తవ్వకాలు చేపట్టడం జరుగుతుందని, గతంలో ఖిల్లా పరిసరాల్లో ఎలాంటి తవ్వకాలు చేపట్టిన పోలీసులు చట్టపరంగా న్యాయపరంగా శాఖ పరంగా కేసులు నమోదు చేసి గస్తీలు నిర్వహించేవారు అని, ప్రస్తుత ఉన్న ఫ్రెండ్లీ పోలీస్ లో మొలంగూర్ గ్రామంలో గస్తీ కరువడంతో, ముఠాగా ఏర్పడి గ్రామంలో మార్చ్ 24వ తేదీన రెండు కార్లు వచ్చి గుట్ట సమీపంలోని ఓ ప్రదేశంలో ఉండడం గ్రామస్తులందరూ గమనించారని, ఇట్టి సమాచారాన్ని, గ్రామ సర్పంచు పూదరి రాజు, కేశవపట్నం ఎస్సై కట్కూరి శేఖర్ రెడ్డి కి కూడ సమాచారం అందించగా ఎస్సై శేఖర్ రెడ్డి తన సిబ్బందితో వచ్చి తనిఖీలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. మార్చ్ 25న ఉదయము గ్రామ సర్పంచ్ రాజు కొంతమంది. గ్రామస్తులు సమాచారం అందించగా, సర్పంచ్ రాజు యువకులతో కలిసి, మొలంగూర్ ఖిల్లా లో దూద్ బావి కి వెళ్లే దారి పక్కన గుప్త నిధుల కోసం తవ్వకాలు చేపట్టినట్లు సొరంగం కనిపించడంతో, కేశపట్నం పోలీసులకు సమాచారం అందించారని, పోలీసులు, జిల్లా పురావస్తు శాఖ అధికారులు గ్రామంలో క్షేత్రస్థాయి పరిశీలన తనిఖీలు నిర్వహించి, గుప్త నిధుల తవ్వకాలు జరిగినట్లు గుర్తించారని, గ్రామంలో గుప్త నిధులు తబకాలు చేపట్టే ముఠాలోని సభ్యుడు నరబలి ఇచ్చేందుకు ముందుకు వచ్చినట్లు గ్రామంలో చర్చ జరుగుతుందని, ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మొలంగూర్ గ్రామంలో క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించి గుప్త నిధుల ముఠాను గుర్తించి, గ్రామస్తుల భయాందోళన తొలగించాలని కోరుచున్నాము. నిర్లక్ష్యం చేస్తే గ్రామస్తులు అందరం ఏకమై ఆందోళనలు చేస్తామని రాజు హెచ్చరించారు. సర్పంచు రాజు, గుడాటి పల్లె గ్రామ ఉపసర్పంచ్ సింగిరెడ్డి సుభాష్ రెడ్డి, గ్రామ మాజీ ఉప సర్పంచ్, తుమ్మ వెంకటపతి, సీనియర్ న్యాయవాది మోరే శ్రీనివాస్, రమేష్, గణేష్, తిరుపతి, తోపాటు యువకులు ఉన్నారు.

మాతా శిశు ఆసుపత్రిలో మరో క్లిష్టమైన శస్త్రచికిత్స విజయవంతం

పెద్దపల్లి (వుదయం ప్రతినిధి)

డిసిహెచ్ఎస్ కార్యాలయము, పెద్దపల్లి బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన 45 సంవత్సరాల మహిళ తీవ్ర కడుపు నొప్పి మరియు అధిక రక్తస్రావంతో పెద్దపల్లి జిల్లా ఆసుపత్రికి వచ్చింది. వైద్యులు సమగ్రంగా పరీక్షలు నిర్వహించగా, గర్భాశయంలో పెద్ద గడ్డ ఉన్నట్లు గుర్తించారు. ఆధునిక వైద్య పద్ధతిలో హిస్టరెక్టమీ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించి గడ్డను పూర్తిగా తొలగించడం జరిగింది.ఇట్టి సర్జరీ లో పాల్గొన్న వైద్యుల బృందం, గైనకాలజిస్ట్ డాక్టర్ అనసూయ గారు మరియు అనేస్తేషియా డాక్టర్ రామం గారు. ఈ సర్జరీ చేసిన వైద్య బృందంను మరియు OT సిబ్బంది ని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ గారు ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. అదేవిధంగా ప్రజలందరూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న నవజాత శిశు కేంద్రం సేవలు, 2 డి ఎకో సేవలు, ఆధునిక పరిజ్ఞానంతో కూడిన లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్సలు, యూరాలజీ సేవలు మరియు రూట్ కెనాల్ సేవలను ఉపయోగించుకోవాలని, మరియు ఈ సేవలలో ఏవైనా ఇబ్బందులు ఎదురైనచో నేరుగా సూపరింటెండెంట్ గారిని కలవచ్చు అని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ గారు ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భం గా ప్రజలందికి సూపరింటెండెంట్ గారు చేయు విజ్ఞప్తి ఏమనగా వారికి సంబందించిన పేషెంట్ హాస్పిటల్ లో ఉన్న సమయం లో సానిటేషన్ గురించి గాని, వాష్ రూమ్ శుభ్రత గురించి గాని ఎవరైనా డబ్బులు అడిగినా గాని మరియు ఏ ఇతర సమస్య ఉన్నా కూడా నర్సింగ్ సూపరింటెండెంట్ ని, RMOని, నేరుగా సూపరింటెండెంట్ గారిని సంప్రదించగలరు లేని యెడల ఫిర్యాదులను కంప్లైంట్ బాక్స్ లో ఇవ్వవచ్చు, వారి సమస్యని వెంటనే పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేస్తాం అని సూపరింటెండెంట్ గారు తెలియచేయడమైనది మరియు ప్రభుత్వ ఆసుపత్రి లో అన్ని రకముల సేవలు ఉచితం ఎవ్వరికి లంచం ఇవ్వరాదు అని తెలియచేసారు.

పెద్దకల్వలలో కొనసాగుతున్న ఇంటింటి సర్వే

పెద్దపల్లి (వుదయం ప్రతినిధి)

ఎల్ సి డి సి (Leprosy Case Detection Campaign) సర్వేలో భాగంగా ఈ నెల 23 నుంచి ఏప్రిల్ 5 వరకు జరుగుతున్న ఇంటింటి కుష్టు వ్యాధి నిర్ధారణ కార్యక్రమాన్ని ఈ రోజు రాష్ట్ర పరిశీలకులు డా. రాజు గారు సందర్శించి సమీక్షించారు. ఈ సందర్భంగా పి ఎచ్ సి గర్రెపల్లి మరియు పి ఎచ్ సి రాఘవపూర్ కేంద్రాల పరిధి లోని సుగులాంపల్లి మరియు పెద్దకల్వల గ్రామాలలో కొనసాగుతున్న ఇంటింటి సర్వేను పరిశీలించి, ఫీల్డ్ సిబ్బందికి తగు సూచనలు అందించారు.తదుపరి పెద్దపల్లి జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారుల కార్యాలయంలో ఎల్ సి డి సి కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో అధికారులు కుష్టు వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా శాశ్వత అంగవైకల్యాన్ని నివారించవచ్చని తెలియజేశారు.జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. ప్రమోద్ కుమార్ గారు మాట్లాడుతూ, సమాజంలోని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని, కుష్టు రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని పిలుపునిచ్చారు. భారతదేశం నుండి కుష్టు వ్యాధిని 31 మార్చి 2027 నాటికి పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో అందరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.శరీరంపై మొద్దుబారిన మచ్చలు లేదా రాగి రంగులో కనిపించే మచ్చలు ఉన్నవారు వెంటనే ఆరోగ్య కార్యకర్తలకు తెలియజేయాలని, లేదా సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులను సంప్రదించి ఉచిత చికిత్స పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డా. సుధాకర్ రెడ్డి గారు, రాష్ట్ర పరిశీలకుల బృంద సభ్యులు సకల రెడ్డి గారు, వెంకటేశ్వరచారి గారు, శ్రీ సురేందర్ గారు, డి పి ఎం ఓలు బి. దేవి సింగ్ గారు, కె. రమేష్ గారు పాల్గొని సూచనలు అందించారు.

జనగణన సమర్థవంతంగా నిర్వహించాలి

మంచిర్యాల (వుదయం ప్రతినిధి)

జనగణన2027 మొదటి విడతలో భాగంగా ఇండ్ల గణన ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ భారతి హోళీకేరి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా జనగణన అధికారులతో జనగణన, ఇండ్ల గణన ప్రక్రియలు, మ్యాప్ తయారీ, ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల నియామకం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ మాట్లాడుతూ జనగణన కార్యక్రమంలో భాగంగా ఇండ్ల గణన ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలని, ప్రక్రియ నిర్వహణ, సాంకేతికత వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి గణన చేయాలని తెలిపారు. దేశంలోనే తొలిసారిగా జనగణనను పూర్తిగా డిజిటల్ పద్ధతి ద్వారా చేపట్టడం జరుగుతుందని, మే 11వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు జనగణనలో భాగంగా ఇండ్ల గణన కార్యక్రమం కొనసాగుతుందని, కుటుంబాల వివరాలు పూర్తిగా నమోదు చేయబడతాయని, సన్నాహక పనులు మొదలు పెట్టాలని తెలిపారు. యాప్ నిర్వహణలో ఎటువంటి సాంకేతిక సమస్యలు తలెత్తినా వెంటనే పరిష్కరించి ప్రక్రియ సజావుగా సాగేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో జనగణన 2027 మొదటి విడతలో భాగంగా ఇండ్ల గణన విధులు అధికారులు, సిబ్బంది సమన్వయంతో సక్రమంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా జనగణన అధికారి పాపయ్య, ఉపగణాంక అధికారి, అదనపు జనగణన అధికారి రాజేందర్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి.అన్వేష్, అధికారులు పాల్గొన్నారు.

సహకార సంఘం సభ కీలక తీర్మానాలు ఆమోదం

నాగిరెడ్డిపేట్,వుదయం

మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ తాండూర్ కిచ్చన్నపేట సంఘం మహాజన సభ సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశాన్ని నిర్వహించినట్లు సీఈవో మురళి తెలిపారు. కార్యక్రమానికి అఫీషియల్ పర్సన్ ఇన్‌చార్జ్, సీనియర్ ఇన్‌స్పెక్టర్ సిహెచ్. రాధిక ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సంఘ సభ్యులు, రైతుల ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో సంఘం కార్యదర్శి డి. చంద్ర మురళి 2025 ఏప్రిల్ 1 నుంచి 2026 ఫిబ్రవరి 28 వరకు జరిగిన ఆదాయంఖర్చుల వివరాలను సభ ముందుకు ప్రవేశపెట్టారు.ఈ సందర్భంగా రైతులు పలు ముఖ్య సమస్యలను ప్రస్తావించారు. యూరియా ఎరువును మండలాల వారీగా కాకుండా సంఘ పరిధిలోని గ్రామాల వారీగా పంపిణీ చేయాలని కోరారు. అలాగే సంఘం కార్యాలయ ఆవరణలో ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని సూచించారు.దీర్ఘకాలిక రుణాల వసూళ్లకు ఓటిఎస్ (వన్ టైం సెటిల్‌మెంట్) విధానం అమలు చేయాలని సభలో తీర్మానం చేశారు. కార్యదర్శి చంద్రమౌళి వెల్లడించారు. వివిధ గ్రామాలకు చెందిన రైతులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో ప్రత్యేక వైద్య శిబిరం

నాగిరెడ్డిపేట్,వుదయం

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నాగిరెడ్డిపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు వైద్య అధికారి డా. సృజన్ కుమార్ తెలిపారు.ఈ శిబిరంలో జనరల్ ఫిజీషియన్, గైనకాలజిస్ట్, ఆర్థోపెడిక్, కంటి మరియు దంత వైద్య నిపుణులు పాల్గొని రోగులకు సేవలు అందించారు.మొత్తం 259 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు పంపిణీ చేశారు. అదేవిధంగా, తీవ్రమైన సమస్యలు ఉన్న 49 మందిని కామారెడ్డి జనరల్ ఆసుపత్రికి రిఫర్ చేయగా, గైనకాలజిస్ట్ డా. జి. దీప్తి, ఆర్థోపెడిక్ డా. పి. హరిత, కంటి వైద్య నిపుణులు డా. వార్షిక, దంత వైద్య నిపుణులు డా. అఖిల్, జనరల్ ఫిజీషియన్ డా. శబరిష్ సూపర్వైజర్లు సునంద, సుభాషిణి, స్టాఫ్ నర్స్ మానస, ఫార్మసిస్ట్, డీఈఓ బాలకృష్ణ, మెయిల్ వర్కర్ మురళీ కృష్ణ, పాల్గొన్నారు.

అఖిలపక్ష సమావేశం

లక్షెట్టిపేట, వుదయం ప్రతినిధి

ఇటీవల కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో నియోజవర్గాల పెంపుపై చేసిన ప్రకటనతో రాష్ట్రంలో అసెంబ్లీ స్థానాల పెరుగుదల నేపథ్యంలో లక్షెట్టిపేట ను తిరిగి నియోజకవర్గంగా ఏర్పాటు కై జన్నారం, దండేపల్లి, లక్షెట్టిపేట, హాజీపూర్, మండల నాయకులు పట్టణంలోని స్థానిక ఐబీ విశ్రాంత భవనంలో కార్యాచరణ గురించి సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... లక్షెట్టిపేట నియోజవర్గంగా ఉండేదని, అప్పటి నిజాం ప్రభుత్వం నుంచి లక్షెట్టిపేట్ తాలూకు గొప్ప చరిత్ర ఉండేదని అది మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నల్మాస్ కాంతయ్య, మాజీ వైస్ చైర్మన్ పొడేటి శ్రీనివాస్, కౌన్సిలర్లు, మాజీ డీసీఎంఎస్ చైర్మన్లు తిప్పని లింగన్న పాల్గొన్నారు.

బాధితుల సమస్యల పరిష్కారమే

లక్ష్యంగా గ్రీవెన్స్ డే

రాజన్న సిరిసిల్ల జిల్లా. వుదయం :

ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈరోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 36 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.....ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

డిమాండ్లు నెరవేర్చకుంటే చీకట్లోకి రాష్ట్రం

పెద్దపల్లి, (వుదయం ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర విద్యుత్ రంగంలో పని చేస్తున్న ఆర్టిజన్లు,ఆన్ మ్యాన్ మరియు మీటర్ రీడర్ల సమస్యల పట్ల విద్యుత్ యాజమాన్యం ప్రదర్శిస్తున్న ఉదాసీన వైఖరిపై కార్మిక లోకం భగ్గుమంటూ, తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం పోరాటాన్ని ఉధృతం చేశారు.గత మార్చి 26న నిర్వహించిన ఒక రోజు ధర్నాకు యాజమాన్యం నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో,కార్మికులు మరోసారి భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆర్టిజన్ జిల్లా చైర్మన్ మల్ల కిషన్ రెడ్డి,ఆన్ మ్యాన్ జిల్లా అధ్యక్షులు ఇరుగురాల రమేష్ మాట్లాడుతూ యాజమాన్యం తమ డిమాండ్లను వెంటనే అంగీకరించని యెడల ఏప్రిల్ 2న రాష్ట్రవ్యాప్తంగా అన్ని సర్కిల్ కార్యాలయాల ముందు వంటవార్పు కార్యక్రమాన్ని నిర్వహిస్తామని,అప్పటికి కూడా స్పందన లేని పక్షంలో ఏప్రిల్ 8 నుండి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెకు వెళ్తామని యాజమాన్యానికి అల్టిమేటం జారీ చేశారు. ప్రధానంగా ఆర్టిజన్ల స్టాండింగ్ ఆర్డర్‌ను తక్షణమే రద్దు చేసి సర్వీస్ రూల్స్‌ను అమలు చేయాలని,ఆన్ మ్యాన్ కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించి వారిని విద్యుత్ సంస్థలో విలీనం చేసుకోవాలని, అలాగే మీటర్ రీడర్లు మరియు మిగిలి ఉన్న పీస్ రేటు కార్మికులకు పూర్తి స్థాయిలో ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు.ఈ ధర్నా కార్యక్రమంలో దాదాపు 100 మందికి పైగా ఆర్టిజన్లు,ఆన్ మ్యాన్, స్పాట్ బిల్లర్లు మరియు పీస్ రేటు కార్మికులు పాల్గొని నిరసన వ్యక్తం చేయగా, అన్ని యూనియన్ల నాయకులు ఈ పోరాటానికి సంఘీభావం ప్రకటించారు.తమ సమస్యలపై ప్రభుత్వం, యాజమాన్యం వెంటనే సానుకూల నిర్ణయం తీసుకోవాలని, లేనిపక్షంలో సమ్మె ద్వారా విద్యుత్ సేవలు నిలిచిపోతే దానికి యాజమాన్యమే బాధ్యత వహించాల్సి ఉంటుందని నాయకులు తీవ్రంగా హెచ్చరించారు.

కరీంనగర్ ఏఆర్ ఏసీపీగా

బాధ్యతలు స్వీకరించిన ప్రతాప్

కరీంనగర్ మార్చి 30(వుదయం ప్రతినిధి)

కరీంనగర్ పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఏసీపీ ఏ ఆర్ గా ప్రతాప్ సోమవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ నుండి బదిలీపై వచ్చిన ఆయన, కరీంనగర్ కమిషనరేట్ కార్యాలయంలో రిపోర్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయండి

పెద్దపల్లి (వుదయం ప్రతినిధి)

పెద్దపల్లి జిల్లాలో మక్కల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరుతూ జాతీయ బీసీ సంఘం నేషనల్ కోఆర్డినేటర్ మున్నూరుకాపు యూత్ రాష్ట్ర కన్వీనర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ప్రజా వాణిలో జిల్లా కలెక్టర్ , జిల్లా అదనపు కలెక్టర్ విజ్ఞప్తి చేశారుసోమవారం ప్రజావాణి సందర్భంగాపెద్దపల్లి కలెక్టరేట్లో మక్కలు మక్కజొన్న కొనుగోలు కేంద్రాలు చేయాలని ఉమ్మడి జిల్లాలో వరి తర్వాత మొక్కజొన్న రెండో ప్రధాన పంట సాగుతుందని , మెట్ట ప్రాంతాలు బోరుల కింద మొక్కజొన్న పంటను సాగు చేసి రైతులు ఆదాయం సమకూర్చుకుంటున్నారని ఈ సీజన్లో ఉమ్మడి జిల్లా పరిధిలో 95,900 ఎకరాల్లో రైతులు మొక్కజొన్న సాగు చేశారనిదాదాపుగా మూడు లక్షల టన్నుల దిగుబడి అంచనా వేస్తున్నారనిపెద్దపల్లి జిల్లాలో 18,851 ఎకరాలలోమొక్కజొన్న సాగు చేస్తా ఉన్నారని,కరీంనగర్ జిల్లాలో 30,242 జగిత్యాల జిల్లాలో 42,500 రాజన్న సిరిసిల్ల జిల్లా 4308 ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేస్తున్నారనిఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఒక చొప్పదండిలో మాత్రమే ఏర్పాటు చేశారనిపెద్దపల్లి జిల్లాలో ప్రత్యేకంగా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారుఇక పెద్దపల్లి జిల్లా విషయానికొస్తే పెద్దపల్లి జిల్లాలో ప్రధానంగా కాల్వ శ్రీరాంపూర్ మండలంలో మొక్కజొన్నను అత్యధికంగా పండిస్తున్నారని కాల్వ శ్రీరాంపూర్ మండలం తో పాటు కాల్వ శ్రీరాంపూర్, ఓదెల, ధర్మారం, జూలపల్లి , మండలాల్లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను అత్యంత త్వరగా ప్రారంభించాలని ఈ సందర్భంగా జాతీయ బీసీ సంఘం నేషనల్ కోఆర్డినేటర్మున్నూరుకాపు *యూత్ రాష్ట్ర కన్వీనర్సామాజిక కార్యకర్త ఆకుల స్వామి వివేక్ పటేల్ విజ్ఞప్తి చేశారుఈ కార్యక్రమంలో ఆకుల స్వామి వివేక్ పటేల్ తో పాటు సామాజిక కార్యకర్త కోమటిపల్లి రాజేందర్ నేత, జాగీలపు నర్సింగం ఉన్నారు

తండ్రి స్ఫూర్తితో ముందుకు

సాగుతున్న డీసీసీ అధ్యక్షుడు

నిజాంసాగర్, మార్చి 30(వుదయం ప్రతినిధి):

కామారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ తండ్రి, నిజాంసాగర్ మండలంలోని బంజపల్లి గ్రామ మాజీ సర్పంచ్, మాజీ ఎంపిటిసి అయిన ఏలే సంగమేశ్వర్ వర్ధంతిని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ తన తండ్రి సమాధి వద్దకు వెళ్లి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ పట్ల అపారమైన నిబద్ధతతో పనిచేస్తూ, పార్టీ బలోపేతానికి గ్రామ స్థాయిలో కృషి చేసిన నాయకుడిగా గుర్తింపు పొందారు.

స్త్రీనిధి అవార్డులు సాధించిన..

అధికారులకు అభినందనలు

పెద్దపల్లి, (వుదయం ప్రతినిధి)

హైదరాబాద్‌లో నిర్వహించిన స్త్రీనిధి 13వ జనరల్ బాడీ సమావేశంలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి అవార్డులు సాధించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అవార్డు గ్రహీతలను ప్రత్యేకంగా అభినందించారు.శనివారం హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో రాష్ట్ర పంచాయతీరాజ్ & గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి సీతక్క, SERP సీఈఓ & MEPMA ఎండీ దివ్య దేవరాజన్ గారి చేతుల మీదుగా పెద్దపల్లి జిల్లాకు స్త్రీనిధి అవార్డులు ప్రదానం చేయబడిన విషయం తెలిసిందే.ఈ సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ తన చాంబర్‌లో అవార్డు గ్రహీతలను అభినందించారు.మున్సిపల్ పరిధిలో (MEPMA) రుణాల పంపిణీ, వసూళ్లలో అగ్రస్థానంలో నిలిచినందుకు జె. అరుణ శ్రీ, జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ & అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ప్రతిభా పురస్కారం అందుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో (SERP) స్త్రీనిధి కార్యక్రమాల విజయవంతమైన అమలుకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి శ్రీమతి ఎం. కాళిందిని గారు పురస్కారం అందుకున్నారు.అలాగే స్త్రీనిధి నిర్వహణలో విశేష ప్రతిభ కనబరిచిన అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి బి. రవీందర్ గారు, మొత్తం జిల్లా స్థాయిలో (SERP & MEPMA) అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఆర్. దుర్గా ప్రసాద్, రీజినల్ మేనేజర్ స్త్రీనిధి గారు అత్యున్నత పురస్కారాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇదే స్ఫూర్తితో వచ్చే ఆర్థిక సంవత్సరంలో కూడా స్త్రీనిధి కార్యకలాపాల్లో అన్ని అంశాలలో జిల్లా రాష్ట్ర స్థాయిలో అగ్రగామిగా నిలవాలని అధికారులకు సూచించారు. అద్భుత ఫలితాలు సాధించి రాష్ట్రస్థాయి గుర్తింపును తెచ్చినందుకు SERP, MEPMA మరియు స్త్రీనిధి సిబ్బందిని అభినందించారు. మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. అనంతరం మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో పూర్తి సహకారం అందించినందుకు కలెక్టర్ ను మున్సిపల్ కమిషనర్లు వెంకటేష్ , మనోహర్,రమేష్,లు కలిసి సత్కరించారు.

ఆర్.టి.సి బస్ స్టాండ్ పరిసరాల్లో సిసి కెమెరాల ఏర్పాటుకు సన్నాహాలు

కరీంనగర్ (వుదయం ప్రతినిధి);

కరీంనగర్ ఆర్.టి.సి బస్ స్టాండ్ ప్రాంతంలో ఇటీవల వరుసగా చోటు చేసుకుంటున్న ద్విచక్ర వాహనాల దొంగతనాల నివారణకు పోలీసు యంత్రాంగం పటిష్ట చర్యలు చేపట్టింది. ఈ మేరకు దొంగతనాలకు తావులేకుండా ఉండేలా బస్ స్టాండ్ పరిసర ప్రాంతాల్లో అత్యాధునిక సిసి కెమెరాలను ఏర్పాటు చేసేందుకు స్థలాలను గుర్తించారు. సోమవారం కరీంనగర్ టౌన్ ఏసీపి, వన్ టౌన్ ఇన్ స్పెక్టర్ ప్రత్యక్షంగా బస్ స్టాండ్ ప్రాంగణాన్ని సందర్శించి, భద్రతా పరమైన అంశాలను పర్యవేక్షించారు.వాహనాల పార్కింగ్ ప్రదేశాలు, ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను క్షుణ్ణంగా పరిశీలించి, కెమెరాలు అమర్చాల్సిన పాయింట్లను గుర్తించారు. బస్ స్టాండ్ వద్ద అనుమానాస్పద వ్యక్తుల కదలికలను ఎప్పటికప్పుడు కనిపెట్టేలా 24 గంటల నిఘాను ఏర్పాటు చేయడమే ఈ చర్యల ప్రధాన ఉద్దేశ్యం అని ఏసీపీ తెలిపారు. పోలీసులకు సహకరించాలని అధికారులు కోరారు. బస్ స్టాండ్ వచ్చే ప్రయాణికుల రక్షణ మరియు వాహనాల భద్రత విషయంలో రాజీ పడే ప్రసక్తి లేదని, త్వరలోనే ఈ నిఘా వ్యవస్థను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకువస్తామని అధికారులు ఈ

ఎల్ఓసి అందజేత...

- ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్

జగిత్యాల మార్చి 29 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణానికి చెందిన బుర్ర సునీత నరాల సంబంధిత వ్యాధితో బాధపడుతూ చికిత్స తీసుకునేందుకు ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నారు స్థానిక నాయకులు ఇట్టి విషయాన్ని జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ దృష్టికి తెలిపగా స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 5 లక్షల రూపాయల ఎల్ఓసి ని సునీత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం అందజేశారు ఎల్ఓసి మంజూరు కావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ కు సునీత కుటుంబ సభ్యులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో వెలుగు దినపత్రిక స్టాఫ్ రిపోర్టర్ రాజేష్ నాయకులు రామకృష్ణ రెడ్డి నాగరాజు శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడం డ్రైవర్ల ప్రధాన బాధ్యత...

- జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్
- వాహనాలకు రేడియం స్టిక్కర్లు తప్పనిసరి...

కోరుట్ల మార్చి 30 (వుదయం ప్రతినిధి) రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పించేందుకు తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అర్రైవ్ అలైవ్ (ఏ క్యాంపెయిన్ ఫర్ సేఫ్ రోడ్స్) కార్యక్రమంలో భాగంగా సోమవారం కొరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో కొరుట్ల మెట్పల్లి ప్రాంతాలకు చెందిన లారీ ఐచర్ ఇతర భారీ వాహనాల డ్రైవర్లు యజమానుల కోసం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ హాజరై ట్రాఫిక్ నియమాలు డిఫెన్సివ్ డ్రైవింగ్ ప్రాముఖ్యత రహదారి భద్రతపై మార్గదర్శకాలు అందించారు.

ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఇతర ప్రమాదాల కంటే రోడ్డు ప్రమాదాల వల్లనే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఈ ప్రమాదాలను గణనీయంగా తగ్గించేందుకు గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు రోడ్డు భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయడం ప్రజల్లో డిఫెన్సివ్ డ్రైవింగ్ సంస్కృతిని పెంపొందించడం అర్రైవ్ అలైవ్ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు.

రోడ్డు ప్రమాదాలు ఎప్పుడు ఎలా జరుగుతాయో ముందుగా ఊహించలేమని కాబట్టి నివారణ చర్యలు అత్యంత కీలకమని స్పష్టం చేశారు చిన్న నిర్లక్ష్యాలే పెద్ద ప్రమాదాలకు దారి తీస్తాయని అలాంటి

సంఘటనల వల్ల కుటుంబాలకు తీరని నష్టం కలుగుతుందన్నారు ప్రతి డ్రైవర్ బాధ్యతాయుతంగా వ్యవహరించి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు రాత్రి సమయంలో వాహనాలను రోడ్డు పక్కన నిలిపే సందర్భాల్లో రేడియం స్టిక్కర్లు తప్పనిసరిగా అమర్చుకోవాలని తద్వారా ఇతర వాహనదారులకు వాహనాలు స్పష్టంగా కనిపించి ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు.

అధిక శాతం ఉన్న ఎల్ఈడి లైట్లు ఎదురుగా వచ్చే వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తాయని వాటిని నియంత్రణలో వినియోగించాలని సూచించారు అలాగే అధిక లోడ్ తో లారీలు ఐచర్ వాహనాలు నడపడం ప్రమాదకరమని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ స్వయంగా లారీలు వ్యాన్ వాహనాలకు రేడియం స్టిక్కర్లను అతికించి డ్రైవర్లకు భద్రతా చర్యలపై అవగాహన కల్పించారు.

అనంతరం గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మెట్పల్లి డీఎస్పీ అడ్డూరి రాములు కొరుట్ల సీఐ సురేష్ బాబు మెట్ పల్లి సిఐ అనిల్ కుమార్ ఎస్సై చిరంజీవి మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ ఎంవిఐ శ్రీనివాస్ తదితరులు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించారు.

ఈ కార్యక్రమంలో మెట్పల్లి డీఎస్పీ అడ్డూరి రాములు రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ స్థానిక ప్రజాప్రతినిధులు కొరుట్ల సీఐ సురేష్ బాబు మెట్పల్లి సీఐ అనిల్ కుమార్ కొరుట్ల ఎస్సైలు చిరంజీవి రామచంద్రం మెట్పల్లి ఎస్సై కిరణ్ మేడిపల్లి ఎస్సై శ్రీధర్ రెడ్డి కథలాపూర్ ఎస్సై రవికిరణ్ అలాగే లారీ వ్యాన్ అసోసియేషన్ సభ్యులు డ్రైవర్లు యజమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్ దిశా నిర్దేశంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం...

జగిత్యాల మార్చి 29 (వుదయం ప్రతినిధి) జగిత్యాల రూరల్ మండల అంతర్గం మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తూ పదవి విరమణ పొందిన గడ్డం మహిపాల్ రెడ్డి పదవి విరమణ మహోత్సవ కార్యక్రమానికి అంతర్గం రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఆదివారం నిర్వహించగా పెట్టి వేడుకలకు హాజరై శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ పదవి విరమణ అనంతరం వారి జీవితం ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని సామాజిక సేవలో ముందు ఉండాలని ఆకాంక్షించారు. అంతకుముందు ప్రముఖ న్యాయవాది ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తండ్రి మాకునురు హనుమంత రావు ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఒక నిమిషం మౌనం పాటించి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో గ్రామ మండల నాయకులు వివిధ ఉపాధ్యాయ సంఘం సభ్యులు గ్రామస్తులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గత వైభవం కొరకు కార్యకర్తలు కృషి చేయాలి...

- కోరుట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మానుక ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో అన్నదానం...

కోరుట్ల మార్చి 29 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గంలో గత వైభవం కొరకు కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు తెలుగుదేశం పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ మానుక ప్రవీణ్ కీర్తిశేషులు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఆశయాలను ప్రతి కార్యకర్త కృషి చేయాలని అలాగే మన అధినేత పేదల ఆశాజ్యోతి ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తెలంగాణలో పార్టీ పునర్జీవం పోసుకోవాలని ఆశిస్తూ పార్టీ స్థాపించి 43 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలుగుదేశం హయాంలో తెలంగాణకు ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన ఘనత మన తెలుగుదేశం పార్టీదెనని తెలుపుతూ అలాగే హైదరాబాద్ ని అంతర్జాతీయంగా ఎంతో కృషి చేసిన ఘనత మన పార్టీదేనని హైదరాబాదులో బిజినెస్ స్కూల్స్ సాఫ్ట్వేర్ పరంగా హైదరాబాద్ను ప్రపంచ పటంలో పేరు తెప్పించిన ఘనత మన తెలుగుదేశం పార్టీదెనని ఎన్నో లక్షల ఐటీ ఉద్యోగాలకు కారణం

మన తెలుగుదేశం పార్టీ అని మహిళా జన్మభూమి ఏర్పాటు చేసి మహిళలకు రిజర్వేషన్స్ కల్పించిన ఘనత చంద్రబాబు దేనని మన ముఖ్యంగా దళిత మహిళకు స్పీకర్ అవకాశం కల్పించి అలాగే కేంద్రంలో దళిత స్పీకర్ బాలయోగి కి ఈ అవకాశం కల్పించిన ఘనత చంద్రబాబు నాయుడు దేనని ప్రవీణ్ కుమార్ తెలిపారు మళ్లీ తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవం కొరకు కృషి చేయాలని ప్రవీణ్ కుమార్ కార్యకర్తలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్ కార్యదర్శి రఫీ కోరుట్ల మండల అధ్యక్షులు మారుతి ప్రధాన కార్యదర్శి కటకం మహదేవ్ మల్లాపూర్ మండల అధ్యక్షులు మల్లారెడ్డి కార్యదర్శి సాగర్ మెట్పల్లి మండల అధ్యక్షులు రమేష్ గౌడ్ కార్యదర్శి రాజ్ కోరుట్ల టిడిపి నాయకులు రమేష్ వాసిం సుల్తాన్ ధర్మరాజు పోశయ్య పెద్దిరెడ్డి శేఖర్ తెలుగు మహిళ నాయకురాలు దివ్య శాంత కళ్యాణి లక్ష్మి పద్మ సోనీ విజయ దుర్గ గంగు రాంబాయి మల్లీశ్వరి మాధురి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరం.

- ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్

జగిత్యాల మార్చి 29 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పావని కంటి ఆసుపత్రి ఆపి రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన నిరుపేదలు 12 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఉచిత కళ్ళ అద్దాలు మందులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్ రామకృష్ణ రెడ్డి శ్రీనివాస్ రావు నాగరాజు ఆసుపత్రి సిబ్బంది నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి...

- పలు సమస్యలపై వినతులు స్వీకరణ...
- జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్
- ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య :74

జగిత్యాల మార్చి 30 (వుదయం ప్రతినిధి) ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అదేశించారు సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు వినతులను అదనపు కలెక్టర్ లు ఆర్డీఓ లతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు కాగా తేదీ 30 3 2026 సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 74 ఫిర్యాదులు వినతులు వచ్చాయని వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి రాజ గౌడ్ జగిత్యాల కోరుట్ల మెట్ పెల్లి ఆర్డీవో లు మధు సూదన్ జీవాకర్ రెడ్డి నరసింహారావు వివిధ శాఖల జిల్లా అధికారులు తహసీల్దార్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ రక్షణ అందరి కర్తవ్యం కావాలి...

- టీబీసీ జేఏసి రాష్ట్ర అధ్యక్షులు హరి అశోక్ కుమార్

జగిత్యాల మార్చి 29 (వుదయం ప్రతినిధి) రాజ్యాంగ రక్షణ అందరి కర్తవ్యం కావాలని టీబీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు హరి అశోక్ కుమార్ అన్నారు ఆదివారం జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా లో ప్రబుద్ధ భారత్ ఇంటర్నెషనల్ హైదరాబాద్ కార్యవర్గ సభ్యులు దిక్కీ జిల్లా కో ఆర్డినేటర్ నల్ల శ్యాం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహంకు పూల మాలలు సమర్పించి స్మరించే కార్యక్రమం నిర్వహించారు ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథి గా హాజరైన హరి అశోక్ కుమార్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి అంబేద్కర్ ఆశయాలు సూక్తులు రాజ్యాంగ రక్షణ అంశాలపై మాట్లాడారు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు రాజ్యాంగం ఆత్మ లాంటిదన్నారు నీచ రాజకీయాలను నిరోదించేందుకు ప్రజాస్వామ్య పాలన సజావుగా కొనసాగేందుకు అన్ని పార్టీలు మేధావులు ప్రజా సంఘాలు రాజకీయాలకతీతంగా ఐక్యంగా పోరాడాలని సూచించారు అంబేద్కర్ ఫోటో ను భారత కరెన్సీ నోట్ల పై ముద్రించాలని అన్ని పార్టీల ఎంపీలు పార్లమెంట్ లో ఆమోదానికి కేంద్రం పై ఒత్తిడి తేవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ లో తీర్మానం చేయించి కేంద్ర ప్రభుత్వంకు

పంపాలని కోరారు అనంతరం కో ఆర్డినేటర్ నల్ల శ్యాం మాట్లాడుతూ ఆధునిక భారత దేశానికి రాజ్యాంగం ను అందించి సామాజిక న్యాయం సమానత్వం ప్రాథమిక హక్కులను కల్పించి న అంబేద్కర్ ఆశయాల సాధనకు అన్ని వర్గాలు కృషి చేయాలనే సంకల్పంతో ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని కోరారు ఈ కార్యక్రమంలో కార్యక్రమ బిసీ ఎస్సీ ఎస్టీ జేఏసి జిల్లా అధ్యక్షులు మానాల కిషన్ మట్టిపూలు ఎడిటర్ తక్కళ్ల దేవయ్య దళిత క్రిస్టియన్ నేత ఆనంద్ ప్రవీణ్ కుమార్ టీబిసీ మహిళా సంఘాల జిల్లా అధ్యక్షురాలు గంగం జలజ కార్యదర్శి బక్కశెట్టి లక్ష్మి సీనియర్ సిటిజన్స్ పెన్షనర్స్ నాయకులు గౌరిశెట్టి విశ్వనాథం పి అశోక్ రావు పిసి హన్మంత్ రెడ్డి ఎండి యాకూబ్ ఎండి ఇక్బల్ యాకూబ్ హుస్సేన్ జాఫర్ వివిధ సంఘాల ప్రతినిధులు కంటే అంజయ్య పులి గోవర్ధన్ దాసరి లచ్చయ్య రుద్ర మనోహర్ దుర్గం మోహన్ బొల్లం ప్రభాకర్ రాగం రమేష్ సంకె మహేష్ సుంకరి పెళ్ళి అశోక్ సుంకే కిష్టయ్య దుమాల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

మన్ కీ బాత్ కార్యక్రమ వీక్షణ...

కోరుట్ల మార్చి 29 (వుదయం ప్రతినిధి) ప్రధానమంత్రి నరేంద్రమోదీ మన్ కీ బాత్ ప్రత్యక్ష కార్యక్రమాన్ని తిలకిస్తున్న కోరుట్ల నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ వై అనూప్ రావు డాక్టర్ స్వీతి అనూప్ రావు డాక్టర్ రీతు కౌన్సిలర్ ఇందూరి తిరుమల వాసు భారతీయ జనతా పార్టీ నాయకులు అల్లాడి ప్రవీణ్ మాడవేణి నరేష్ సుధవేణి మహేష్ ఉరుమండ్ల చరణ్ మ్యాకల గణేష్ ఎర్ర రాజేందర్ బత్తిని అనుదీప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అకాడమీ కొరకు స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాలు...

జగిత్యాల మార్చి 30 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అనుమతితో 2026 – 27 అకాడమీ కొరకు స్పోర్ట్స్ స్కూల్ హకీంపేట కరీంనగర్ ఆదిలాబాద్ క్రీడా పాఠశాలల నందు 4వ తరగతి విద్యార్థిని విద్యార్థుల ప్రవేశాల కొరకు ప్రతి మండల కేంద్రాలలో ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకున్న వారు మాత్రమే జిల్లాస్థాయి ఎంపిక కొరకు 31 3 2026 మంగళవారం రోజున స్వామి వివేకానంద మినీ స్టేడియం జగిత్యాలలో ఉదయం 8 గంటల నుండి నిర్వహించబడును ఎట్టి క్రీడా ఎంపికకు హాజరయ్యే విద్యార్థిని విద్యార్థులు ఈ క్రింద తెలుపబడిన ధృవపత్రాలను తీసుకొని రాగలరు ఆధార్ కార్డు ప్రస్తుత పాఠశాల నుండి మూడవ తరగతి స్టడీ సర్టిఫికెట్ అభ్యర్థి జనన ధ్రువీకరణ పత్రం మూడవ తరగతి ప్రోగ్రెస్ రిపోర్ట్ ఐదు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు కుల ధ్రువీకరణ పత్రం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న పత్రం కావున జగిత్యాల జిల్లాలోని అర్హత కలిగిన విద్యార్థిని విద్యార్థులు సంబంధిత మండల విద్యాశాఖ అధికారి ప్రధానోపాధ్యాయులు వ్యాయామ ఉపాధ్యాయులను సంప్రదించగలరని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి కే రాజ్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు.

డబుల్ బెడ్రూం ఇళ్ల వద్ద సమస్యలను పరిష్కరించండి...

- జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన హనుమాండ్ల జయశ్రీ

జగిత్యాల మార్చి 30 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణానికి సంబందించిన ఇల్లు లేని నిరు పేద వర్గాల కొరకు నూకపెల్లి వద్ద 4520 డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించారు ఇందులో 520 ఇండ్లు ఒక వైపు 4 వేల ఇండ్లు ఒకవైపు నిర్మాణం చేశారు మొదటగా 520 ఇండ్ల నిర్మాణం వద్ద ఉన్న సమస్యలు ఈ కాలనీలో డ్రైనేజీ నిర్మాణం చేసి డ్రైన్ వాటర్ కొరకు ఒక సంపు ఏర్పాటు చేసి దాని నుండి బయటకు మోటార్ల ద్వారా బయటకు పంపింగ్ చేసే విదానం అది ఇప్పటికి కట్టి కొన్ని నెలలు గడుస్తున్న దాన్ని ఇప్పటి వరకు ప్రారంభించకపోగా తీర చూస్తే మోటార్లు పని చేయటం లేదని రిపేరు చూపిస్తున్నామని అది పంచాయతీరాజ్ కార్యాలయ అదికారులు నిర్మాణం చేశారని వారి ఆదీనంలో ఉందని దాని కీ మాకివ్వలేదని మున్సిపల్ వారు చెప్పటం డ్రైన్ వాటర్ నిండి విపరీతమైన దోమలు అక్కడ నివసించే పరిస్థితి లేదు కావున వెనువెంటనే ఆ నీటిని బయటకు పంపే విధంగా చర్యలు తీసుకోవాలని 520 ఇండ్ల మద్య నిర్మాణం చేసినప్పటి నుండి మున్సిపల్ వారు ఊడ్వడం చెత్త సేకరణ చేయకపోవడంతో ప్రజలు చాల ఇబ్బందులకు గురవుతున్నారు ఈ కాలనీలో విపరీతమైన చెట్లు పెరిగి అక్కడ సాయంత్రం అయింది అంటే నడిచే పరిస్థితి లేదు ఎందుకంటే అక్కడ పాములు తిరగడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు కావున ఆ చెట్లను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని 520 ఇండ్ల మద్యలో కరెంటు పోల్స్ ఉన్న లైటింగ్ లేక చాల ఇబ్బందులవుతున్న దృష్ట్యా మున్సిపల్ వారు పూర్తి స్థాయి లైటింగ్ ఏర్పాటు చేయాలని 520 ఇండ్ల కాలనీలో బోర్ వెల్ వేసారు కాని వాటికి పంపులు ఏర్పాటు చేయకపోవడంతో మిషన్ భగీరథ నీరు రాని సందర్భంలో వాటర్ కు

చాల ఇబ్బంది అవుతున్న దృష్ట్యా వాటికి మోటార్లు కాని పంపులు కానీ ఏర్పాటు చేసి అందుబాటులోకి తీసుకోని రావాలని 520 ఇండ్ల కు సంబందించి గతంలో స్థల సేకరణలో బాగంగా ఒక రోడ్డు ఉండగా దాన్ని ఇప్పుడు గోడపెట్టి మూసివేయడం జరిగింది దాన్ని వినియోగంలోకి తీసుకువచ్చినట్లయితే మెయిన్ రోడ్డుకు అనగా కరీంనగర్ రోడ్డుకు దగ్గరగా ఉంటుంది రవాణ సౌలభ్యంగా ఉంటుంది కావును రోడ్డు వినియోగంలోకి వచ్చే విధంగా చూడగలరని ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు 99 రోజుల కార్యక్రమంలో భాగంగా డుబుల్ బెడ్రూమ్ ఇండ్లు 4520 వద్ద స్పెషల్ డ్రైవ్ గా తీసుకొని అక్కడున్న చెట్లను తొలగించడం డ్రైన్ క్లీన్ చేయటం మొత్తం కాలనీలో ఊడ్వటం అక్కడ నెలకొన్న సమస్యలన్నింటిని పరిష్కారం చేయాలని కాలనీ ప్రజలందరీ పక్షాన మనవి చేస్తున్నట్లు మాజీ కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ తెలిపారు ఈ కార్యక్రమంలో హనుమాండ్ల జయశ్రీ తో పాటు కాలనీ వాసులు చెట్పల్లి కిషన్ ఎం గణేష్ పిఎం స్వామి ఎం సుమన్ పవన్ విమల రమేష్ పరశురామ్ గౌడ్ సోహెల్ లావణ్య జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ...

- ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్

జగిత్యాల మార్చి 29 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ 6వ వార్డులో 10 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణం శరవేగంగా విస్తరిస్తుందని జగిత్యాల పట్టణంలో శివారు ప్రాంతాలు కలవడంతో అభివృద్ధి విస్తరించే ప్రయత్నం చేయటం జరిగిందన్నారు ప్రతి ఒక్కరు ఇంటి నిర్మాణ సమయంలో రోడ్డు వెడల్పు గా ఉండే విధంగా లే అవుట్ ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని తడి పొడి చెత్త వేరుగా ఇవ్వాలని పట్టణ అభివృద్ధి లో ప్రజలు భాగస్వామ్యం కావాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ మాజీ జడ్పీటీసీ ముస్కు ఎల్లారెడ్డి కౌన్సిలర్ చీటి లక్ష్మీ నారాయణ మాజీ వైస్ చైర్మన్ మన్సూర్ సురేందర్ రావు క్యాదసు నాగయ్య కొలగని మధు డిఈ ఆనంద్ ఏఈ అనిల్ కౌన్సిలర్ లు వార్డు నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ డిమాండ్

పర్వతగిరి, మార్చి 30 (వుదయం) : పర్వతగిరి మండలంలోని, అన్నారం షరీఫ్, రావూరు, మోత్య తండా గ్రామాల్లో ఉపాధి హామీ పనులను వ్యవసాయ కార్మిక సంఘం వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పర్యటించి మాట్లాడారు ఉపాధి హామీ చట్టం 2005 తీసుకు వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కొనసాగించాలి

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం వి బి జి రామ్ జి చట్టాన్ని తీసుకువచ్చి పేదలను మోసం చేస్తుందని ఈ సందర్భంగా వారు మండిపడ్డారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నవీన్ల స్వామి వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ మొగు లోజు శారద మండల కన్వీనర్ పోడేటి దయాకర్ అన్నారం షరీఫ్ గ్రామ కార్య దర్శి పోడేటి అపర్ణ పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు స్వామి మాట్లాడుతూ పేదలకు అన్యాయం చేసే 125 రోజుల పేరుతో ప్రచారం చేసుకుంటున్నావి బి జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని ఈ సందర్భంగా కూలీలకు ధైర్యం కల్పించారు చట్టం భవిష్యత్తులో కూలీలకు పని కనిపించలేని దుస్థితి వస్తుందని ఈ సందర్భంగా వారు మండిపడ్డారు కేంద్ర ప్రభుత్వం బాధ్యత నుండి తప్పుకోవడానికి పేరుకు 125 రోజులు చెప్పుతో బడ్జెట్లో 60 శాతం నిధులు ఇచ్చి 125 రోజుల పని ఎలా చేయిస్తారు ఇది ప్రజలను మోసం చేయటమేనని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇట్టి సమస్యలపై ప్రజలు సంఘటితం కావాలని వారు మాట్లాడారు

కార్పొరేట్ పాఠశాలలను తలపించేలా విద్యార్థుల దుస్తులు

జయశంకర్ భూపాలపల్లి మార్చి 30(వుదయం జిల్లా ప్రతినిధి):

కార్పొరేట్ పాఠశాలలను తలపించేలా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు దుస్తులను కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేస్తుందని మహాదేవపూర్ సర్పంచ్ హసీనా భానో అక్బర్ ఖాన్ అన్నారు మహాదేవపూర్ ఐకెపి ఏపీఎం రాజన్న ఆధ్వర్యంలో మహిళా సంఘాల నేతృత్వంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రభుత్వం అందించే కొత్త యూనిఫాం కోసం

సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలు విద్యార్థుల కొలతలాలను తీసుకున్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ హసీనాబానో అక్బర్ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే వస్త్రం ను తీసుకోని ఐకెపి ఆధ్వర్యంలో మహిళా సంఘాలు విద్యార్థులకు యూనిఫామ్ లను కుట్టి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు కుట్టిన ఒక్కొక్క డ్రెస్సుకు 75 రూపాయల చొప్పున మహిళలకు అందించడం జరుగుతుందని దానితో మహిళలకు ఉపాధి అవకాశాలు కలగడంతో పాటు సర్కారు బడులలో విద్యార్థులు నూతన రంగులలోని యూనిఫామ్ లతో కళకళలాడుతరానికి అన్నారు.మహాదేవపూర్ హై స్కుల్ కు సంబంధించి 176 మంది విద్యార్థులకు దుస్తులను కుట్టి ఇవ్వడం జరుగుతుందని ఐజేపి ఏపీఎం రాజన్న తెలిపారు ఈ కార్యక్రమంలో ఏపీఎం రాజన్న, ఎంఈఓ పురుషోత్తం రెడ్డి, తో పాటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జియో కోఆర్డినేషన్లతో హద్దులు నిర్ణయించాలి
జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

మల్లంపల్లి, మార్చి 30 (వుదయం ప్రతినిధి) : రామచంద్రపూర్గ్రామంలోని భూములకు జియో కోఆర్డినేషన్ తో హద్దులు నిర్ణయించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు. సోమవారం రోజున మల్లంపల్లి మండలం రామచంద్రపూర్ రైతు వేదికలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సర్వేర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రామచంద్రపూర్ గ్రామంలో రీ సర్వే చేపడుతున్న 10580 ఎకరాల భూమిని క్షుణ్ణంగా సర్వే చేయాలని, ప్రతి రైతు భూములను సర్వే నిర్వహించి జియో కోఆర్డినేషన్ ద్వారా హద్దులు నిర్ణయించాలని తెలిపారు.సర్వేయర్లు రైతులతో సమన్వయం చేసుకుంటూ ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా సర్వే పూర్తి చేయాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వెంకటేష్, తాసిల్దార్ విజయభాస్కర్ , సర్వే ఏడి కుసుమ కుమారి, డిప్యూటీ ఇన్స్పెక్టర్ సతీష్ చంద్ర,ఆర్ ఐ విజేందర్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు

ఎస్సీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి పథకాలు

దరఖాస్తుల ఆహ్వానం

హనుమకొండ, మార్చి 30 (వుదయం ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన "షెడ్యూల్డ్ కులాల వార్షిక ప్రణాళిక 202526" కింద జిల్లాలోని అర్హులైన ఎస్సీ నిరుద్యోగ యువత నుండి స్వయం ఉపాధి పథకాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఈ పథకం ద్వారా ఎస్సీ యువత ఆర్థిక పురోగతి సాధించడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల వారికి వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల వారికి రూ. 2.00 లక్షల లోపు ఉండాలి.

వ్యవసాయేతర పథకాలకు 2150 ఏళ్లు, వ్యవసాయ పథకాలకు 2160 ఏళ్ల మధ్య ఉండాలి. పథకాలు: ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు (రూ. 1.00 లక్ష), ఈఆటోలు (రూ. 3.00 లక్షలు), సోలార్ పంప్ సెట్లు (రూ. 3.00 7.00 లక్షలు), పాడి గేదెల పంపిణీ (రూ. 2.40 లక్షలు) వంటి పథకాలు అందుబాటులో ఉన్నాయి. ప్రత్యేక ప్రాధాన్యత: జొమాటో, స్విగ్గీ, రాపిడో, ఉబెర్ వంటి ప్లాట్ఫారమ్లలో పనిచేసే ఎస్సీ వ్యవస్థాపకులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. ఆసక్తి గల అభ్యర్థులు 31.03.2026 నుండి 08.04.2026 వరకు పోర్టల్ (https://tgobmmsnew.cgg.gov.in) ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు పత్రాలను సంబంధిత మండల కార్యాలయాల్లో లేదా మున్సిపల్ కమిషనర్ కార్యాలయాల్లో సమర్పించాల్సి ఉంటుంది. గత ఐదేళ్లలో ప్రభుత్వ లబ్ధి పొందిన వారు లేదా 'దళిత బంధు' లబ్ధిదారులు ఈ పథకానికి అనర్హులు. రాజీవ్ యువ వికాసం కింద దరఖాస్తు చేసుకున్న వారు కూడా అర్హులే అని ఆయన తెలిపారు.

వడగాలులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

– జిల్లా కలెక్టర్ డా. సత్య శారద

వరంగల్, మార్చి 30 (వుదయం జిల్లా ప్రతినిధి) : వేసవిలో వడగాల్పులతో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు పాటించేలా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డా. సత్య శారద కలెక్టరేట్ అధికారులను ఆదేశించారు. సోమవారం రోజున కలెక్టరేట్లో వేసవి వడగాల్పుల కార్యాచరణ ప్రణాళిక2026పై కలెక్టర్ అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,

ఎండ తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి శాఖ తమ పరిధిలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి సమర్పించాలని సూచించారు.

తాగునీటి సరఫరా, వైద్య సేవలు, విద్యుత్, పశుసంవర్ధక, మున్సిపల్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖలు పరస్పర సమన్వయంతో పని చేసి ప్రజలకు అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.హీట్ వేవ్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, అవసరమైన చోట నీడ ఏర్పాట్లు, చలువేంద్రాలు ఏర్పాటు చేసి తాగునీటి సదుపాయాలు కల్పించాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) గణేష్, జెడ్పీ సీఈవో రాంరెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, వరంగల్ ఆర్డీవో సుమ, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

యువత చైతన్యంతోనే సమాజాభివృద్ధి

కాళేశ్వరం గ్రామ సర్పంచ్ మోహన్ రెడ్డి

జయశంకర్ భూపాలపల్లి మార్చి 30 (వుదయం జిల్లా ప్రతినిధి):

కాళేశ్వరం గ్రామపంచాయతీ పరిధిలో గత వారం రోజులు గా నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ సామాజిక కార్యక్రమాలు ప్రోగ్రాం అధికారిని డాక్టర్ ఇ మాధవి ఆధ్వర్యంలో (ఎన్ఎస్ఎస్) ముగింపు కార్యక్రమాలు సోమవారం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ వేడుకకు కళాశాల ప్రిన్సిపల్ జన్ను విజయకుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా కాళేశ్వర గ్రామ సర్పంచ్ మోహన్ రెడ్డి హాజరై విద్యార్థి దశ నుండే సమాజంపై సామాజిక పరిస్థితులపై అవగాహన కలిగి ఉండాలని ప్రతి విషయాన్ని సమాజంలో జరుగుతున్నటువంటి అనేక విషయాలపై సరైన అవగాహన కలిగి సమస్యను తెలుసుకుని దానిని నివారించడానికి ప్రయత్నం చేయాలని మానవసేవయే మాధవ సేవ అనే సూక్తిని వారు విద్యార్థులకు గుర్తు చేశారు వాలంటీర్ల సేవాభావాన్ని ప్రశంసించారు. విశిష్ట అతిథిగా యూనియన్ బ్యాంక్ మేనేజర్ పవన్ పాల్గొని, యువత సమాజ అభివృద్ధిలో ముఖ్య పాత్ర పోషించాల్సిన అవసరాన్ని వివరించారు.ఉప సర్పంచ్ సుధీర, మాట్లాడుతూ ఎటువంటి సమస్యనైనా అలవోకగా పరిష్కరించే శక్తి సామర్థ్యం యువతలో మెండుగా ఉంటుందని యువత దానిని గ్రహించి అభివృద్ధి వైపు బాటలు వేయాలని పేర్కొన్నారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రమ్య, గ్రామ సెక్రెటరీ సత్యనారాయణ, గ్రామ వార్డు సభ్యులు తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను అభినందించారు.గత వారం రోజులుగా ఎన్ఎస్ఎస్ శిబిరంలో విద్యార్థులు గ్రామ పరిశుభ్రత, ఆరోగ్య అవగాహన, పర్యావరణ పరిరక్షణ వంటి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి గ్రామ ప్రజల మన్ననలు పొందారు. కార్యక్రమానంతరం కళాశాల ప్రిన్సిపాల్ అతిథులను శాలువాతో సన్మానించడం జరిగింది అదేవిధంగా పిలువగానే పెద్ద మనసుతో ముగింపు కార్యక్రమానికి హాజరై తమ అమూల్యమైన సందేశాలను వాలంటీర్లకు అందిస్తూ వారిని ఉత్తేజపరిచిన పెద్దలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అధ్యాపకుల బృందం పాల్గొన్నారు

అరుణోదయ సాంస్కృతిక సమఖ్య
తెలంగాణ రాష్ట్ర 7వ మహాసభ ను జయప్రదం చేయండి

ముస్మిలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

కొత్తగూడ మార్చి 30 (వుదయం ప్రతినిధి): అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య తెలంగాణ రాష్ట్ర 7వ మహాసభ లను హైదరాబాద్ లొ ఏప్రిల్ 10 11న నిర్వహిస్తున్నమని, ఈ మహాసభ లను జయప్రదం చేయాలనీ కోరుతూ కొత్తగూడ మండలం ముష్మి గ్రామంలోపోస్టర్ ఆవిష్కరణ నిర్వహించారు.కామ్రేడ్ భూక్య పూర్ణచందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లొ అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య మహబూబాబాద్ జిల్లా నాయకులు కామ్రేడ్ జామ్లా పాల్గొని మాట్లాడుతూ దోపిడీ రాజ్యం పై ఎక్కుపెట్టిన గలమై, శ్రామిక వర్గాల వెన్నుతట్టే బలమై ఉదయించిన స్వర ప్రభాతమే అరుణోదయ సంస్కృతిక సమైక్య. తెలంగాణ రైతంగా సాయుధ పోరాటం లొ గర్జించిన బండి యాదగిరి వారసత్వన్ని ఒడిసి పట్టుకున్నది అని, శ్రీకాకుళం జమిడికా మోత పాణిగ్రహి పాటల స్ఫూర్తితో, గోదావరిలోయ ప్రతిఘటన

ప్రేరణ తో అరుణోదయ 1974 లొ ఆవిర్భావించిందని, 52 సంవత్సరాల ఈ సుధీర్గ ప్రయాణం లొ దోపిడీ, పిడన, అణిచివెతలకు వ్యతిరేకం గా దప్పుల దరువుల మొగుస్తు ఉప్పెన తీరుగా ఉరికోస్తున్న జానపదాలతో జైత్రయాత్ర సాగిస్తుంది. పల్లె ప్రజల జీవితం నుండి జాలువారిన ఒగ్గు కథ, బుర్ర కథ, హరికథ, నృత్యం లాంటి అనేక కళా రూపాలతో ప్రజలని చైతన్యం చేసింది. ఆంధ్ర పాలకుల దోపిడీ ని, మోసాన్ని కళా రూపాల తో తూట లాంటి పాటతో ప్రజలను ఉద్యమం వైపు నడిపించింది,. ఈ క్రమం లొ అనేక మంది కళాకారులు తమ ప్రాణాలు కోల్పోయారు. కానూరి వెంకటేశ్వర్లు, రామారావు, పల్స బిక్షం,ఏనుగుల వెంకన్న,కోడి శ్రీరాములు, సుబ్బారావు లాంటి అనేక మంది అమర కళాకారులను యాది చేసుకొని గతాన్ని సమీక్షా చేసుకొని, భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించుకొనూటకు తెలంగాణ రాష్ట్ర 7వ మహాసభ లను హైదరాబాద్ లొ ఏప్రిల్ 10,11 తేదీ లలో జరుపుకుంటుంది అని, ఈ మహాసభ లను జయప్రదం చేయాలనీ కోరినారు.

ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కామ్రేడ్ సూర్యం సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి, శ్రీశైలం, తాళ్ల పెల్లి ప్రభాకర్, పిట్టల దేవేందర్, గుర్రం అజయ్, రాసమల్ల శ్రీను, నాగేష్, సతీష్, రామ్ సింగ్, బిచ్చు, శారద, రామ్ ధన్, వెంకన్న, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ సేవల్లో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలవాలి

– రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా లోక్భవన్లో గవర్నర్ను మర్యాదపూర్వకంగా కలిసిన రెడ్ క్రాస్ ప్రతినిధి బృందం

హైదరాబాద్, మార్చి 30 (వుదయం ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్ర గవర్నర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు శివ ప్రతాప్ శుక్లా ను సోమవారం రోజున లోక్భవన్లో రెడ్ క్రాస్ రాష్ట్ర పాలక మండలి సభ్యులు మరియు జిల్లా చైర్మన్లు మర్యాదపూర్వకంగా కలిశారు. హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఇ. వి. శ్రీనివాస్ రావు నేతృత్వంలోని ప్రతినిధి బృందం గవర్నర్కు ఘన స్వాగతం పలికింది.ఈ సందర్భంగా వారు గవర్నర్కు రెడ్ క్రాస్ 'సెవెన్ ప్రిన్సిపుల్స్' షీల్డ్, హనుమకొండ భద్రకాళి అమ్మవారి శాలువా, ప్రసాదాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హనుమకొండ రెడ్ క్రాస్ వార్షిక సర్వసభ్య సమావేశం నివేదిక పుస్తకాన్ని అందజేసి, రాష్ట్ర వ్యాప్తం గా జిల్లాల్లో కొనసాగుతున్న సేవా కార్యక్రమాలను వివరించారు. ఇప్పటివరకు తెలంగాణ రెడ్ క్రాస్ అందిస్తున్న సేవలు అద్భుతంగా ఉన్నాయని, భవిష్యత్తులో జాతీయ స్థాయిలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని గవర్నర్ ఆకాంక్షించారు. యూత్ రెడ్ క్రాస్ విభాగాలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఎండకాలం దృష్ట్యా బ్లడ్ సెంటర్లలో రక్త కొరత ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, రక్తదాన శిబిరాలను ముమ్మరం చేయాలని ఆదేశించారు.తెలంగాణ రెడ్ క్రాస్ సొసైటీ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచేలా తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని గవర్నర్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.గవర్నర్ను కలిసిన వారిలో హనుమకొండ జిల్లా చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి, రాష్ట్ర పాలకమండలి సభ్యులు ఇ. వి. శ్రీనివాస్ రావు, కె. ప్రసాద్ రావు, మహేందర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, రమేష్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, నటరాజ్, శ్రీనివాస్ రావు తదితరులు ఉన్నారు

ఐడీఓసీ భవన సముదాయాల పన్ను బకాయిల చెక్ అందజేత
కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్

రూ.85.61 లక్షలు బల్దియాకు చెల్లింపు

హనుమకొండ,మార్చి 30 (వుదయం ప్రతినిధి) : హన్మకొండలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సముదాయాలకు (ఐడీఓసీ) సంబంధించిన పన్ను బకాయిలుగా రూ. 85,61,262 మొత్తానికి చెక్‌ను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ సోమవారం హన్మకొండ కలెక్టరేట్ కార్యాలయంలో జీడబ్ల్యూఎంసీ (బల్దియా) అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నగర పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు తమకు ఉన్న పన్ను బకాయిలను వెంటనే చెల్లించి బల్దియాకు సహకరించాలని సూచించారు.

ప్రస్తుత ఆర్థిక సంవత్సర ముగింపుకు కేవలం ఒక రోజు మాత్రమే గడువు మిగిలి ఉన్న నేపథ్యంలో, మార్చి 31 అర్ధరాత్రి వరకు బల్దియా సేవా కేంద్రాలు నగరవ్యాప్తంగా పనిచేస్తాయని తెలిపారు.నగరవాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆస్తి పన్ను, నీటి పన్నుతో పాటు ఇతర బకాయిలను సమయానికి చెల్లించాలని కోరారు. పన్నుల చెల్లింపులో ప్రజల భాగస్వామ్యం నగర అభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సిఎంహెచ్ఓ డా. రాజారెడ్డి, డిప్యూటీ కమిషనర్లు (అడ్మిన్) సమ్మయ్య, బిర్రు శ్రీనివాస్, ఆర్ఐ అనిల్ పాల్గొన్నారు

33/11 కెవి సబ్ స్టేషన్ స్థలం మార్చాలని
జిల్లా కలెక్టర్కు ప్రజావాణిలో గ్రామస్తుల ఫిర్యాదు

మాజీ ఎంపీటీసీ వడ్లకొండ ఎల్ల గౌడ్,

పర్వతగిరి మార్చి 30 (వుదయం ప్రతినిధి) : వరంగల్ జిల్లా, పర్వతగిరి మండలంలోని సోమారం గ్రామానికి మంజూరైన 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణ స్థలంపై గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రతిపాదిత స్థలాన్ని మార్చాలని కోరుతూ గ్రామస్తులు జిల్లా కలెక్టర్కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.సోమవారం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ వడ్లకొండ ఎల్ల గౌడ్, జంగిలి బాబు, జన్ను కనకయ్య, వడ్లకొండ వెంకటేశ్వర్లు తదితరులు కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ప్రస్తుతం సబ్ స్టేషన్ నిర్మాణానికి ఎంపిక చేసిన ప్రదేశం తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల కళాశాల సమీపంలో ఉండటంతో పాటు, నీరు నిలిచే ప్రమాదం ఉన్న ప్రాంతమని వారు తెలిపారు.గతంలో ఇదే ప్రదేశంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం చేపట్ట లేకపోయిన కారణం కూడా నీరు నిలిచే సమస్యేనని గుర్తు చేశారు. అలాంటి ప్రాంతంలో సబ్ స్టేషన్ నిర్మిస్తే భవిష్యత్తులో సాంకేతిక సమస్యలు తలెత్తే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ స్థలాన్ని ఎస్టీ హాస్టల్ క్రీడా ప్రాంగణం, నర్సరీ అభివృద్ధి వంటి అవసరాలకు వినియోగించుకోవచ్చని సూచించారు. దానికి బదులుగా గ్రామంలోని డంపింగ్ యార్డ్ పక్కన ఉన్న ఎత్తైన ప్రభుత్వ భూమి సబ్ స్టేషన్ నిర్మాణానికి అనుకూలమని పేర్కొన్నారు.అలాగే 272 సర్వే నెంబర్‌లో కూడా ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని, ఆ ప్రాంతాన్ని పరిశీలించాలని కోరారు. రెండు ప్రదేశాలు ప్రభుత్వ భూములేనని, ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని సరైన ప్రణాళికతో నిర్ణయం తీసుకోవాలని అధికారులను విజ్ఞప్తి చేశారు.ఈ విషయంపై జిల్లా అధికారులు సమగ్రంగా పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

జాతీయ ఉపాధి హామీ పథకంలో సీసీ రోడ్డుకు భూమి పూజ

నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి.

ఖానాపురం, మార్చి 30 (వుదయం ప్రతినిధి): మండలంలోని కొత్తూరు గ్రామంలోని జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామంలోని సిసి రోడ్డుకు నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు గ్రామ సర్పంచ్ జాటోత్ వినోద్ కుమార్ తో కలిసి భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యడ్ల జగన్మోహన్ రెడ్డి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.కె ముస్తఫా, పంచాయతీ కార్యదర్శి పులి స్రవంతి, ఉప సర్పంచ్ ఆరె సంపత్ కుమార్ వార్డు సభ్యులు జాటోత్ బాలు, జరిపోతుల అజయ్ కుమార్, మద్దూరి బాబు, జాటోత్ రాదావసురం, బైరబోయిన సురేష్, దుడ్డ కళ్యాణివిజేందర్, లావుడియా రాధా, గోవింద స్వప్నరవి, లావుడియా రాధా. కోరే స్వప్నరాము, నాయకులు వేములపల్లి వెంకటప్రసాదరావు, చలిగంటి మల్లికార్జున్, పాల్గొన్నారు.



ధర్మారావుపల్లిలో సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం

నల్లబెల్లి, మార్చి 30, (వుదయం): మండలంలోని అర్షనపల్లి ధర్మారావుపల్లి గ్రామాల్లో అభివృద్ధి పనులకు వేగంగా అడుగులు పడుతున్నాయి. నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ప్రత్యేక చొరవతో మంజూరైన నిధులతో గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం ఘనంగా ప్రారంభించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని, ప్రజల మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు వైనాల అశోక్, ఇఫ్తార్ శేఖర్ గౌడ్, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ చరణ్ సింగ్.ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బౌసింగ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు కుసుంబ రఘుపతి.సర్పంచులు సిద్ధ సంతోష్, ముస్కు పోషలు, పొదిల వసంత శోభన్.మండల కార్యదర్శి జెట్టి రామ్మూర్తి, ఇంద్ర రెడ్డి, డాగాల కృష్ణ, వివిఫ్ జి అధ్యక్షుడు శ్రీనివాస్, మనోహర్, పోగుల కుమారస్వామి, దూలపల్లి రవీందర్రావు, తిప్పని లింగమూర్తి.రంగాపురం గ్రామాధ్యక్షులు రమేష్, రాకేష్, శ్రీను, రాజయ్య, రవి, రాజు, కుమారస్వామి, శివకుమార్, రవీందర్, సారయ్య, రాజ పోశాలు, రాము, మల్లయ్య తదితర కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, పాల్గొన్నారు.

పిల్లల చేతికి పుస్తకం ఇవ్వండి!

పనిముట్లు కాదు అధికారుల హెచ్చరిక

ఏటూరునాగారం, మార్చి 30 (వుదయం ప్రతినిధి) : మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్, ఉమెన్ హబ్ సంయుక్తంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, సోమవారం రోజున కన్నయ్యగూడెం, ఏటూరునాగారం, మంగపేట మండలాలలో విస్తృతంగా పర్యటించాయి. ఈ సందర్భంగా బాల కార్మిక వ్యవస్థను నిరోధించేందుకు, బాలల హక్కులను పరిరక్షించేందుకు సంబంధిత చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి జిల్లా కలెక్టర్ గారి ఆదేశానుసారంగా మిషన్ శక్తి ,మిషన్ వాత్సల్య సిబ్బంది ఈ రోజు విస్తృతంగా వ్యవసాయ క్షేత్రాలలో తనికిలలో బాగంగా , రైతులకు నోటీసులు జారీ చేస్తూ, 14 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టకూడదని, అలాగే 14 నుండి 18 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలలను ప్రమాదకరమైన పనుల్లో నియమించరాదని తెలియజేశారు. ఈ డ్రైవ్‌లో భాగంగా సుమారు 100 మంది రైతులకు నోటీసులు అందజేయబడినాయి. బాలల హక్కులపై అవగాహన కల్పించడం జరిగినది . బాల కార్మిక వ్యవస్థపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. పిల్లలను విద్యలో కొనసాగించేందుకు తల్లిదండ్రులు సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బృందాలు గ్రామాలలో ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పిస్తూ, బాలల భద్రత మరియు సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాయి.

కార్తికేయ జిరాక్స్ సెంటర్ దగ్ధం

కేయూ సెకండ్ గేట్ వద్ద అగ్నిప్రమాదం

హనుమకొండ, మార్చి 30 (వుదయం ప్రతినిధి) : కాకతీయ యూనివర్సిటీ రెండో గేటు ఎదురుగా ఉన్న ప్రముఖ 'శ్రీ కార్తికేయ ఆటో జిరాక్స్' షాపులో ఆదివారం ఉదయం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన ఈ ప్రమాదంలో షాపు పూర్తిగా దగ్ధమైంది.

మూడు విలువైన జిరాక్స్ మిషన్లు, మూడు కంప్యూటర్ సిస్టమ్స్, మూడు ప్రింటర్లు, ఫ్యాన్లు మరియు షాపులో ఉన్న నగదుతో పాటు కీలకమైన స్టడీ మెటీరియల్ మంటలకు ఆహుతయ్యాయి. ప్రమాద విషయం తెలుసుకున్న కేయూ విద్యార్థి సంఘాల నాయకులు, అధ్యాపక బృందం